News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్


NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :277 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 8, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



మేడిగడ్డ వద్దే వారికి సరైన శిక్ష

- కాళేశ్వరం నిర్మాణంలో భారీ తప్పిదాలు
- పాలమూరును పట్టించుకోని గత ప్రభుత్వం
- భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ. 20 లక్షలు
- హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్
- ఈ నెల 9న కొడంగల్‌లో రూ. 10 వేల కోట్ల పనులకు శ్రీకారం
- తాండూరు కందిపప్పుకు ప్రపంచ గుర్తింపు
- యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమష్టి కార్యాచరణ

కొడంగల్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. తెలంగాణకు వరప్రదాయనిగా మారాల్సిన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి, దాని పేరు, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం



ప్రాజెక్టును నిర్మించారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కుప్పకూలిందని, దానికి బాధ్యత వహించాల్సిన నాయకులు ఇప్పుడు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో శనివారం నిర్వహించిన రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను సందర్శించి వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక సాగు పద్ధతులను - మిగతా3లో



దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

- బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు 2 గంటల 10 నిమిషాలే!
- బెంగళూరు--చెన్నై మధ్య 73 నిమిషాలే
- ఏడు హైస్పీడ్ కారిడార్లకు కేంద్రం ప్రతిపాదన
- హైదరాబాద్--చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు
- రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడుల అంచనా
- 4 వేల కిలోమీటర్ల మేర హైస్పీడ్ నెట్‌వర్క్
- ఐటీ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు భారీ ప్రయోజనం

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!

- ప్రధాని మోదీపై అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు..
- 120 ఏళ్ల అధికారంలో ఉన్నా ఆ మహానేతలతో పోలిక సాధ్యం కాదు..
- ఎస్ఐఆర్‌పై పోరాటం ఆగదని స్పష్టీకరణ





ప్రజాస్వామ్యానికి బీజేపీ తీవ్ర నష్టం చేసింది..

- వ్యవస్థల పునరుద్ధరణకు సమష్టి కృషి అవసరం: సోనియా గాంధీ
- మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత విమర్శలు..
- ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు..
- ఆత్మకథలో రాజీవ్‌తో అనుబంధం, రాజకీయ ప్రయాణం

ఎమర్జెన్సీపై కీలక వ్యాఖ్యలు..

ఎమ్మెల్సీ ఓటు కోసం పట్టభద్రుల క్యూ!

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు పోటెత్తిన దరఖాస్తులు!
- రెండు నియోజకవర్గాల్లో 12.69 లక్షల అప్లికేషన్లు..
- గత ఎన్నికల కంటే భారీగా పెరిగిన స్పందన..
- రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో అత్యధిక నమోదు..
- డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా



హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు ఓటరు నమోదు ప్రక్రియకు భారీ స్పందన లభించింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 12,69,761 దరఖాస్తులు అందాయి. గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫామ్-18 సమర్పించే గడువు ముగిసింది. గత 2021 ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య గణనీయంగా పెరిగింది. రెండు నియోజకవర్గాల్లోనూ పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మొత్తం 5,99,394 దరఖాస్తులు అందాయి. జిల్లాలవారీగా చూస్తే రంగారెడ్డిలో అత్యధికంగా - మిగతా3లో



చైనా క్షిపణులకు చెక్ పెట్టేందుకు అమెరికా మాస్టర్‌ప్లాన్

- రెండో ప్రపంచ యుద్ధం నాటి ఎయిర్‌బేస్‌లకు మళ్లీ కళ!
- పసిఫిక్‌లో నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌ల విస్తరణకు అమెరికా ప్రతిపాదన
- రెండో ప్రపంచ యుద్ధం నాటి టినియన్ ఎయిర్‌బేస్ కూడా జాబితాలో
- ఏడాదికి 6,080 విమాన కార్యకలాపాలు నిర్వహించే అవకాశం
- ఒక్కో ప్రాంతంలో వెయ్యి మంది సైనికులతో విన్యాసాలు
- చైనా క్షిపణి దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు ఏసీఈ వ్యూహం

నాలుగు నగరాలకు ఇందిరమ్మ టవర్స్!

- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండలో నిర్మాణాలు
- నాలుగు కార్పొరేషన్లకు ఇందిరమ్మ టవర్స్
- ఇక వరంగల్‌లోనూ ఇందిరమ్మ టవర్స్
- ఇందిరమ్మ టవర్స్ విస్తరణకు సర్కారు సిద్ధం
- త్వరలోనే ఇందిరమ్మ టవర్స్ నోటిఫికేషన్
- మరో నాలుగు నగరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- పేదలకు బహుళ అంతస్తుల ఇళ్లు
- నాలుగు నగరాల్లో 480 ఇళ్ల చొప్పున నిర్మాణం



హైదరాబాద్

రాష్ట్రంలోని పేద, అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నెరవేర్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ గృహ నిర్మాణ పథకాన్ని రాష్ట్రంలోని మరో నాలుగు ప్రధాన నగరాలకు విస్తరించాలని నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో కార్పొరేషన్‌లో 480 ప్లాట్ల చొప్పున నిర్మించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్‌ను పది అంతస్తుల్లో నిర్మిస్తుండగా, మిగిలిన నాలుగు నగరాల్లో జీ+5 - మిగతా3లో

చమురు శుద్ధిలో భారత్ దూకుడు

- అమెరికా, యూరప్‌పై వ్యూహాత్మక ఆధిక్యం
- చమురు శుద్ధి సామర్థ్యంలో భారత్‌కు ప్రపంచంలో నాలుగో స్థానం
- ఏడాదికి 267.1 మిలియన్ టన్నుల ప్రస్తుత సామర్థ్యం
- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల లక్ష్యం
- ముడి చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారం
- ఆరు నెలల్లో పెట్రోలియం ఎగుమతుల విలువ 27.2 బిలియన్ డాలర్లు



మేడిగడ్డ వద్దే వారికి సరైన శిక్ష

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయం, సాగునీటి వినియోగం, భవిష్యత్తు పంటల ప్రణాళికపై మాట్లాడారు.

కట్టామని గొప్పలు.. కూలితే బాధ్యత లేదా?

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తామే గొప్పగా నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో బాధ్యత తీసుకోవడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనుండి నిర్మించానని హరీశ్‌రావు గొప్పలు చెప్పుకున్నారని, తన పేరు హరీశ్‌రావు కాదని, కాళేశ్వరరావు అని చెప్పుకునే స్థాయిలో ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు.

మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు నిల్వ చేయలేని పరిస్థితి ఏర్పడితే కన్నెపల్లి పంపులు ఎలా పనిచేస్తాయని ప్రశ్నించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ నీటిని నిల్వ చేయలేని దుస్థితి నెలకొందన్నారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంటే అసలు ఆ బ్యారేజీని ఎందుకు నిర్మించారని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ వద్ద వారిని పాతిపెట్టడమే సరైన శిక్ష అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

పాలమూరును పదేళ్లు పట్టించుకోలేదు

గత పదేళ్లలో పాలమూరు జిల్లాను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గానికి నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు తమ ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందిస్తోందని, గతంలో ఎకరాకు రూ.2 లక్షలు ఇవ్వడానికి కూడా అప్పటి ప్రభుత్వానికి మనసు



రాలేదని విమర్శించారు. కొడంగల్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు తమ పత్రికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామని, మూడేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

లగచర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

లగచర్ల విషయంలోనూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసి రైతులను భయభ్రాంతులకు గురిచేశాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ, నొయిడా తరహాలో హైదరాబాద్--లగచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. లగచర్లలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. హకీంపేటలో సుమారు 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఉన్నత విద్యాసంస్థలన్నీ ఒకే ప్రాంతంలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ నెల 9న కొడంగల్‌లో రూ.10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

తాండూరు కందిపప్పుకు అంతర్జాతీయ గుర్తింపు

తాండూరు కందిపప్పు నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇప్పటికే తాండూరు కందిపప్పు అనేక దేశాలకు ఎగుమతి అవుతోందని, ఈ ప్రాంత రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు మరింత అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ విమర్శల్లో భాగంగా కేటీఆర్‌పై కూడా సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. వేషాలు మార్చినంత మాత్రాన కేటీఆర్ ఎప్పటికీ రేవంత్‌రెడ్డి కాలేరని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబం చేసిన తప్పులను ఎప్పటికీ మర్చిపోరని వ్యాఖ్యానించారు. ఇసుక వ్యాపారానికి అడ్డుగా ఉన్నారని నేరెళ్ల దళితులను వేధించిన ఘటనను, గిట్టుబాటు ధర అడిగిన రైతులకు ఖమ్మంలో బేడీలు వేసిన ఘటనను ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని పేర్కొన్నారు.

ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి

రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, అయితే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జులై వరకు వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేతల మాటలు నమ్మి రైతులు నష్టపోవద్దని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు, అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమకు ఓటు వేయలేదనే కారణంతో కేసీఆర్ కుటుంబం వారిపై కక్ష పెంచుకుందని, అబద్ధపు ప్రచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తోందని సీఎం ఆరోపించారు. రైతుల సంక్షేమం, సాగునీటి వినియోగం, ప్రాంతీయ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

నాలుగు నగరాలకు ఇందిరమ్మ టవర్స్!

-మొదటిపేజీ తరువాయి

అంతస్తుల విధానంలో నిర్మించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో అనువైన స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో టవర్స్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించడంపై వరంగల్, హనుమకొండ జిల్లాల రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్‌లో విలీనమైన 42 గ్రామాల పరిధిలోని అర్హులకు ఈ పథకం వర్తించే అవకాశం ఉంది. స్థలాన్ని ప్రభుత్వం ఉచితంగా కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు రాయితీ అందించనుంది. మిగిలిన నిర్మాణ వ్యయాన్ని లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది.

30 వేలకు పైగా దరఖాస్తులు

గ్రేటర్ వరంగల్ పరిధిలో రెండు పడక గదుల ఇళ్ల కోసం ఇప్పటికే 30 వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో చాలామంది ఇందిరమ్మ ఇళ్ల పథకంలోని ఎల్-2 జాబితాలో ఉన్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సుమారు 20 వేల మంది లబ్ధిదారులు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు.

నిబంధనల ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహిస్తే వీరిలో 10 వేల నుంచి 12 వేల మంది వరకు అర్హులుగా గుర్తించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దూపకుంటలో 2 వేల ఇళ్లు, తిమ్మాపూర్‌లో 320, దేశాయిపేటలో 200, పైడిపల్లిలో 70 ఇళ్లు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గత ఏడాది నుంచి లబ్ధిదారులు ఇళ్ల కేటాయింపు కోసం ఎదురుచూస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇళ్ల పంపిణీ ప్రక్రియ పలుమార్లు వాయిదా పడటంతో ఆశావహుల్లో నిరీక్షణ కొనసాగుతోంది.



లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటి సర్వే కూడా పూర్తయినట్లు తెలుస్తోంది.

దీపావళిలోగా నోటిఫికేషన్?

ఇందిరమ్మ టవర్స్ పథకానికి సంబంధించి అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలను అధికారులు ఖరారు చేస్తున్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి, మిగిలిన నాలుగు కార్పొరేషన్లకు అనుగుణంగా మార్పులు చేయాలని భావిస్తున్నారు. క్యూర్ పరిధిలో ఒక్కో లబ్ధిదారుడు రూ.6 లక్షల వరకు వాటా చెల్లించే విధానం ఉండగా, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండల్లో లబ్ధిదారుల వాటాను కొంత తగ్గించే అవకాశముందని సమాచారం. ఈ నాలుగు నగరాల్లో స్థలాల గుర్తింపు, అర్హతల ఖరారు, ఇతర పరిపాలనాపరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు పెరిగాయి. ఈ నగరాల్లో పథకం అమలు పూర్తయిన తర్వాత రాష్ట్రంలోని ఇతర జిల్లా కేంద్రాలకు కూడా ఇందిరమ్మ టవర్స్ పథకాన్ని విస్తరించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించనుంది. పట్టణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేని అల్పాదాయ కుటుంబాలకు అందుబాటు ధరలో గృహవసతి కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. నోటిఫికేషన్ విడుదలైతే అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మార్గం సుగమం కానుంది.

దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

న్యూఢిల్లీ: దక్షిణ భారతదేశంలో రైల్వే ప్రయాణ ముఖచిత్రం మారనుంది. ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బెంగళూరు, హైదరాబాద్, అమరావతి, చెన్నై నగరాలను అనుసంధానించే దక్షిణాది బుల్లెట్ రైలు కారిడార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. నవంబర్ 1న బెంగళూరు--ముంబై వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వివరాలు ప్రకటించారు. ఈ హైస్పీడ్ రైలు కారిడార్ అందుబాటులోకి వస్తే బెంగళూరు--హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం సుమారు 2 గంటల 10 నిమిషాలకు తగ్గనుంది. బెంగళూరు--చెన్నై మధ్య ప్రయాణానికి కేవలం 73 నిమిషాలే పట్టనుంది. దీంతో ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో కీలకంగా ఉన్న ఈ నగరాల మధ్య రాకపోకలు మరింత వేగవంతం కానున్నాయి. అయితే ప్రాజెక్టు నిర్మాణం, తుది మార్గం, స్టేషన్లు, పనుల ప్రారంభం, పూర్తయ్యే తేదీలపై మరిన్ని అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

దక్షిణాదిలో హైస్పీడ్ రైలు నెట్‌వర్క్

బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాలను అనుసంధానించడం ద్వారా దక్షిణ భారతదేశంలో సమగ్ర ఆర్థిక ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ నగరాల మధ్య వేగవంతమైన రవాణా సదుపాయాలు ఏర్పడితే ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు మధ్య ఐటీ, స్టార్టప్, ఫార్మా, కార్పొరేట్ రంగాల్లో ఇప్పటికే ఉన్న వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. చెన్నైలోని ఆటోమొబైల్, తయారీ పరిశ్రమలకు బెంగళూరులోని సాంకేతిక, కార్పొరేట్ రంగాలతో వేగవంతమైన అనుసంధానం ఏర్పడుతుంది.



అలాగే హైదరాబాద్ నుంచి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది.

ఏడు హైస్పీడ్ కారిడార్లకు బడ్జెట్‌లో ప్రతిపాదన

2026-27 కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధిని కేంద్రం ప్రకటించింది. వీటిని ప్రధాన నగరాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే కనెక్టర్లుగా రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం సుమారు 4,000 కిలోమీటర్ల మేర ఈ కారిడార్లు విస్తరించనున్నాయి. వీటి ద్వారా దాదాపు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది.

ప్రతిపాదించిన ఏడు కారిడార్లు ఇవే:

ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి ఈ మార్గాల్లో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంచనా ప్రయాణ సమయాల ప్రకారం పుణె-హైదరాబాద్ మధ్య 1 గంట 55 నిమిషాలు, హైదరాబాద్-చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు, ముంబై-పుణె మధ్య 48 నిమిషాలు, ఢిల్లీ--వారణాసి మధ్య 3 గంటల 50 నిమిషాలు, వారణాసి--సిలిగురి మధ్య 2 గంటల 55 నిమిషాలు పట్టే అవకాశం ఉంది.

ఇప్పటికే నిర్మాణంలో ముంబై--అహ్మదాబాద్ బుల్లెట్ రైలు

భారతదేశపు తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టుగా ముంబై--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం కొనసాగుతోంది. సుమారు 508 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో రైళ్లు నడిచేలా రూపొందిస్తున్నారు. ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది స్టేషన్లు ఉండనున్నాయి.

ఆర్థిక రంగానికి కొత్త ఊతం

హైస్పీడ్ రైలు కారిడార్లు అందుబాటులోకి వస్తే నగరాల మధ్య దూరం తగ్గడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులకు కూడా ప్రోత్సాహం లభించనుంది. ముఖ్యంగా హైదరాబాద్--బెంగళూరు మధ్య వేగవంతమైన రైలు కనెక్టివిటీ ఏర్పడితే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత విస్తరించే అవకాశం ఉంది. దక్షిణాదిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి నగరాలు మరింత చేరువ కావడంతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయి.

ఎమ్మెల్సీ ఓటు కోసం పట్టభద్రుల క్యూ!

-మొదటిపేజీ తరువాయి

1,51,596 దరఖాస్తులు వచ్చాయి. మేడ్చల్-మల్కాజిగిరిలో 1,41,808, హైదరాబాద్‌లో 1,04,349 మంది ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 45,611, నాగర్‌కర్నూలులో 43,667, వికారాబాద్‌లో 40,147, వనపర్తిలో 29,155, జోగులాంబ గద్వాలలో 22,974, నారాయణపేటలో 20,087 దరఖాస్తులు అందాయి. ఈ నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, నారాయణపేటలో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి.

వరంగల్-ఖమ్మం-నల్గొండకు 6.70 లక్షలు

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మొత్తం 6,70,367 ఫామ్-18 దరఖాస్తులు అందాయి. జిల్లాలవారీగా నల్గొండలో అత్యధికంగా 1,14,525 దరఖాస్తులు వచ్చాయి. ఖమ్మంలో 1,09,971, సూర్యాపేటలో 73,990, హనుమకొండలో 68,056, వరంగల్‌లో 66,957, భద్రాద్రి కొత్తగూడెంలో 57,370, మహబూబాబాద్‌లో 53,718, యాదాద్రి భువనగిరిలో 49,789, జనగామలో 35,418 దరఖాస్తులు అందాయి. జయశంకర్ భూపాలపల్లిలో 17,907, ములుగులో 15,337, సిద్దిపేటలో 7,329 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ నియోజకవర్గంలో సిద్దిపేట జిల్లా అత్యల్ప దరఖాస్తులతో చివరి స్థానంలో నిలిచింది.

గత ఎన్నికల కంటే పెరిగిన స్పందన

2021 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు అందగా, ఈసారి 5,99,394కు పెరిగాయి. అంటే గతంతో పోలిస్తే 22,932 దరఖాస్తులు అదనంగా వచ్చాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో గత ఎన్నికలప్పుడు 5,63,282 దరఖాస్తులు రాగా, ఈసారి 6,70,367కు చేరాయి. గతంతో పోలిస్తే 1,07,085 దరఖాస్తులు పెరిగాయి. రెండు నియోజకవర్గాలను కలిపి చూస్తే గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి 1,30,017 దరఖాస్తులు అధికంగా అందాయి.

పరిశీలనలో మందకొడి.. ఆమోదం పొందినవి 3.49 లక్షలే

దరఖాస్తుల స్వీకరణ ముగిసినప్పటికీ వాటి పరిశీలన ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,15,350 దరఖాస్తులు మాత్రమే ఆమోదం పొందాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 2,33,861 దరఖాస్తులకు ఆమోదం లభించింది. రెండు నియోజకవర్గాల్లో కలిపి 3,49,211 దరఖాస్తులు మాత్రమే ఆమోదం పొందగా, మిగిలిన వాటి పరిశీలన కొనసాగుతోంది.

నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పనకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 25న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. ఈ సమయంలో కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

డిసెంబర్ 30న తుది జాబితా

అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిశీలన అనంతరం డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. అయితే ఆ తర్వాత కూడా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సీఈవో స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు నిర్ణయించిన చివరి తేదీ వరకు అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీంతో ప్రస్తుతం దరఖాస్తు చేయలేకపోయిన అర్హులైన పట్టభద్రులకు మరో అవకాశం అందుబాటులో ఉండనుంది.

11న తమ్మిడికుంట చెరువు ప్రారంభం

పునరుద్ధరించిన చెరువును ప్రారంభించనున్న సీఎం

ఏర్పాట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ఈ నెల 11న ప్రారంభం కానుంది. హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరించిన ఈ చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువు పునరుద్ధరణ పనులు, పరిసరాల అభివృద్ధి, ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. నగరంలోని చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు, నీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా హైడ్రా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేశారు. చెరువుల పూర్వ వైభవాన్ని తీసుకురావడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు ప్రారంభోత్సవ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు.

గంజాయి సామ్రాజ్యాన్ని నడిపిన మహిళా డాన్ అరెస్ట్!

30 కేసులు.. 13 కేసుల్లో పరారీ.. తొమ్మిదేళ్లుగా అక్రమ వ్యాపారం..

గంజాయి సొమ్ముతో భారీగా ఆస్తులు కూడబెట్టిందా? ఈగల్ ఫోర్స్ దర్యాప్తు

గంజాయి సామ్రాజ్యాన్ని నడిపిన మహిళా డాన్ అరెస్ట్!

హైదరాబాద్: తెలంగాణలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఈగల్ ఫోర్స్ మరో కీలక చర్య చేపట్టింది. గత తొమ్మిదేళ్లుగా గంజాయి అక్రమ వ్యాపారంలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళను అరెస్టు చేసింది. నానక్‌రామ్‌గూడకు చెందిన 51 ఏళ్ల కలాపతి నీతూ బాయిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై, కుటుంబ సభ్యులపై 2017 నుంచి 2026 వరకు సుమారు 30 ఎన్‌డీపీఎస్, ఎక్సైజ్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో 13 కేసులకు సంబంధించి ఆమె పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు అనుమానిస్తూ ఆర్థిక లావాదేవీలపై కూడా దర్యాప్తు చేస్తున్నారు.

30 కేసులు.. 13 కేసుల్లో పరారీ

పోలీసుల వివరాల ప్రకారం.. నీతూ బాయి, ఆమె కుటుంబ సభ్యులపై 2017 నుంచి 2026 మధ్య సుమారు 30 ఎన్‌డీపీఎస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో 13 కేసుల్లో ఆమె పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో పలుమార్లు అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీకి వెళ్లినప్పటికీ, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత తిరిగి గంజాయి వ్యాపారాన్ని కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీగా గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. ముఖ్యంగా అద్దె ఇళ్లలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు నివాసాలు మార్పు

గత రెండేళ్లుగా పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్న నీతూ బాయి పోలీసులకు చిక్కకుండా తరచూ నివాసాలు మారుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో ఇళ్లు మారుస్తూ నిఘా నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని కూడా తగ్గించినట్లు వెల్లడించారు. 2026 జూన్‌లో సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు నానక్‌రామ్‌గూడలోని ఆమె నివాసంపై దాడి చేశారు. అయితే అప్పటికి ఆమె అక్కడ లేకపోవడంతో రూ.2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి కొనుగోలు కోసం ఆ ఇంటికి వచ్చినట్లు అనుమానించిన సుమారు 50 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు.

ఆటోలో వెళ్తుండగా పట్టుకున్న ఈగల్ ఫోర్స్

నీతూ బాయి కదలికలపై ఈగల్ ఫోర్స్ టెక్నికల్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. సాంకేతిక సమాచారం, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా ఆమె ఆచూకీని గుర్తించారు. చివరకు మంగళ్‌హాట్ వైపు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి రూ.1,59,500 నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నీతూ బాయి కుటుంబానికి సంబంధించిన గంజాయి అక్రమ రవాణా వ్యవహారాల్లో గతంలోనూ భారీగా మత్తు పదార్థాలు, నగదు పట్టుబడ్డాయి. 2023 ఆగస్టులో ఆమె కుమారుడు స్కార్పియో వాహనంలో 22 కిలోల గంజాయిని తరలిస్తుండగా గోల్కొండ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కుటుంబానికి సంబంధించిన ఆస్తుల తనిఖీల్లో సుమారు రూ.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో గచ్చిబౌలి పోలీసుల దాడిలో 7.5 కిలోల గంజాయి, రూ.5 లక్షల నగదు పట్టుబడ్డాయి.

దీపావళి పర్వదినం సందర్భంగా మండల, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

- భక్తి, ధర్మం, సత్యం, శాంతికి ప్రతీక దీపావళి కూర వెంకటేశ్.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ ఏడు.వలిగొండ మండల కేంద్రానికి చెందిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశ్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని వలిగొండ మండల ప్రజలకు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు హృదయపూర్వక దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానమనే చీకటిపై జ్ఞానమనే వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఇంట్లో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని, రైతులు, వ్యాపారులు, యువత, మహిళలు, విద్యార్థులు అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. భక్తి భావంతో పండుగను జరుపుకుంటూ ఆధ్యాత్మిక విలువలు, సాంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించాలని సూచించారు.దీపావళి సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రేమ, సోదరభావం, ఐకమత్యంతో మెలుగుతూ సమాజంలో మంచి వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. పర్యావరణానికి హాని కలగకుండా, చిన్నారులు మరియు వృద్ధుల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని కూర వెంకటేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు.శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి మండల, జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

అదిలాబాద్ రిమ్స్. ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలేటర్ల చోరీ కేసు ఛేదన

- టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ
- అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ -- నాలుగు వెంటిలేటర్లు స్వాధీనం
- ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్,
- రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలు రికవరీ
- చోరీ చేసిన వైద్య పరికరాలను కొనుగోలు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్
- మహారాష్ట్ర, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ గతంలో చోరీలకు పాల్పడిన నిందితులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్

నిందితుల వివరాలు:

1. సజ్జన్ బసంత్ మోతే (43), ం/శీ బాసన్, నివాసం మహంకాళి వార్డు, చంద్రపూర్, మహారాష్ట్ర.(అరెస్ట్)
2. అభిజిత్ -- మహారాష్ట్ర, చంద్రపూర్.(పరారీ)
3. మేడం కొండా రెడ్డి (35), తండ్రి చిన్నమాల కొండారెడ్డి, నివాసం ప్రగతి నగర్, హైదరాబాద్.(అరెస్ట్)

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు అత్యవసర చికిత్స అందించే వెంటిలేటర్లను చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, చోరీకి గురైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే..

గత నెల 30వ తేదీన మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు టెక్నీషియన్లుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి ప్రవేశించారు. రోగులకు చికిత్స అందిస్తున్న సమయంలో వారి ప్రాణ హాని కలిగించే విధానంగా ఆసుపత్రిలోని రెండో అంతస్తులో ఉన్న =xజఖ, ూూూ=x వార్డులలో రోగులకు అత్యవసర చికిత్స అందించే నాలుగు పనిచేసే మైండ్ రే బ్రాండ్ కు చెందిన వెంటిలేటర్లను చోరీ చేసి మహారాష్ట్రకు తరలించారు.అనంతరం చోరీ చేసిన వైద్య పరికరాలను విక్రయించేందుకు హైదరాబాద్‌కు చెందిన మెడికల్ ఎక్విప్మెంట్ సేల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండా రెడ్డిని సంప్రదించారు. దొంగిలించిన వస్తువులని తెలిసి కూడా కొనుగోలు చేసేందుకు అంగీకరించిన కొండల్ రెడ్డి, వాటిని కొనుగోలు చేయడానికి చంద్రపూర్‌కు వచ్చాడు. వైద్య పరికరాలను కారులో పెట్టుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆదిలాబాద్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులు.. గతంలో మహారాష్ట్రలోని చంద్రపూర్ వద్ద గల నాగ్భీడ్, వని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ వైద్య పరికరాలను చోరీ చేసినట్లు వెల్లడించారు. వీరు దొంగిలించిన వైద్య పరికరాలను హైదరాబాద్‌కు చెందిన కొండా రెడ్డికి విక్రయించినట్లు విచారణలో తేలింది. పోలీసులు నిందితుల వద్ద నుండి రిమ్స్ ఆసుపత్రిలో చోరీ చేసిన నాలుగు వెంటిలేటర్లు, నిజామాబాద్ ఆసుపత్రిలో చోరీ చేసిన ఒక వెంటిలేటర్, ఒక చీూ మిషన్, మహారాష్ట్ర వని ఆసుపత్రిలో చోరీ చేసిన ఫీటల్ మానిటర్, చంద్రపూర్ నాగభీడ్ ఆసుపత్రిలో చోరీ చేసిన డయాథెరపీ మిషన్‌తో పాటు నగదు, రూ 1 లక్ష నగదు, సెల్ ఫోన్లు, ఒక బైకు, కారు స్వాధీనం చేసుకున్నారు. రోగుల ప్రాణాలకు అవసరమైన వైద్య పరికరాలను చోరీ చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వైద్య పరికరాల కొనుగోలు, విక్రయాల విషయంలో అనుమానాస్పద లావాదేవీలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలి. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

సిసి టివి కెమెరాలు ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో దొంగలు దొంగతనాలు చేయడానికి వెనుకడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై అఖిల్, ఆర్ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది హెచ్ సి రమణ, క్రాంతి, త్రిశూల్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దండారి మార్కాపూర్ లో గుస్సాడీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ జీ నగేష్ గారు.



సికె.న్యూస్. గుడిహత్నూర్: ఈ రోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ గోడం నగేష్ గారు గుడిహత్నూర్ మండలంలోని హర్కాపూర్ గ్రామంలో దండారి గుస్సాడీ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీ గారిని సంప్రదాయబద్ధంగా డప్పు భజంత్రులతో నృత్యాలు చేస్తూ ఆహ్వానం పలికారు. గుస్సాడి దండారి నృత్యాలు, మహిళ గోండి నృత్యంతో పాటు కోలాటం ఆడుతూ గిరిజన సంస్కృతి నీ చాటారు ఎంపీ గారు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ గారు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీ.వీ.రమణ, రైల్వే బోర్డు మెంబర్ గణేష్, సర్పంచ్ నిశాంత్, జాదవ్ రమేష్, జుగాదిరావు గ్రామ పటేల్ సర్మేడి, కటోడ తదితరులు పాల్గొన్నార

దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ యువ నాయకుడు సురకంటి మురళీధర్ రెడ్డి

- గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి -- సురకంటి మురళీధర్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ ఏడు. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం సంఘం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సురకంటి మురళీధర్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు హృదయపూర్వక దీపావళి శు భాకాంక్షలు తెలిపారు.

దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, చీకటిని తొలగించి వెలుగులు నింపే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా సంఘం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి మంచి మార్గదర్శకంగా ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం, సామాజిక సేవాభావం పెంపొందించుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.మండల, జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండాలని సురకంటి మురళీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

ఐటీ టవర్ నుంచి బట్టి సావర్గావ్ గ్రామం వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరు చేయించాలని డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్‌ను కలిసిన గ్రామస్తులు



సికె.న్యూస్. ఆదిలాబాద్:ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఐటీ టవర్‌కు అనుసంధానంగా బట్టి సావర్గావ్ గ్రామం నుంచి దుబ్బగూడ మోడల్ కాలనీ మీదుగా వెళ్లే మట్టి రహదారిని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతూ బట్టి సావర్గావ్ గ్రామస్తులు ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, బట్టి సావర్గావ్ గ్రామం నుంచి దుబ్బగూడ మోడల్ కాలనీ మీదుగా ఐటీ టవర్‌కు వెళ్లే రహదారి ప్రస్తుతం మట్టి రహదారిగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు.

ఐటీ టవర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ మార్గంలో రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారిని బీటీ రోడ్డుగా నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ డాక్టర్ నరేష్ జాదవ్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు స్పందిస్తూ, గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బట్టి సావర్గావ్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు నల్ల గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, తడిసిన వెంకట్ రెడ్డి, లోగిటి శ్రీనివాస్, కోరటి ప్రభాకర్, అన్నం సెంటన్న, దొంతుల వెంకటేష్, దర్శనాల ప్రవీణ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలయ్య గుట్టను సుందర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



రూ.2 కోట్లతో సమగ్ర అభివృద్ధి పనులు.. రహదారి, తాగునీరు, హరిత హోటల్‌తో ఆధునిక వసతులు

ఆధ్యాత్మికతకు పర్యాటక శోభ తీసుకువస్తాం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:వనపర్తి ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే తిరుమలయ్య గుట్టను సకల సౌకర్యాలతో కూడిన సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. పర్యాటక అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

శనివారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తిరుమలయ్య గుట్టను సందర్శించారు. మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంజూరైన రూ.2 కోట్లతో తిరుమలయ్య గుట్టకు మెరుగైన రహదారి, తాగునీటి సదుపాయం, హరిత హోటల్ నిర్మాణం, పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. భక్తులు, పర్యాటకులు కుటుంబ సమేతంగా సౌకర్యవంతంగా సందర్శించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి నెల 7వ తేదీన వనపర్తి ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారని, అదే విధంగా స్థానికంగా కొలువై ఉన్న తిరుమలయ్య గుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కూడా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల 7వ తేదీన స్థానిక భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని తిరుమలయ్య గుట్టకు ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత గుర్తింపు తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, మండల అధ్యక్షుడు రవి యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, సర్పంచుల ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, ఎస్ఎల్ఎన్ రమేష్, కౌన్సిలర్లు గొల్ల రవి, క్రాంతి గౌడ్, పీతాంబరం, సర్పంచులు శివ, వాల్యా నాయక్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, రఘు యాదవ్, చుక్క రాజు, పాల రవి, దేవన నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు పురపాలకం 3,4,5 గుండా ప్రవహిస్తున్న బుగ్గవాగును ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కనకయ్య పరిశీలన



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు నవంబర్ 07.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో 3,4,5 వార్డులలో ప్రవహిస్తున్న బుగ్గవాగుకు ఇరువైపుల రిటైనింగ్ వాల్ మంజూరు త్వరితగతిన పనులు మొదలుపెట్టాలని, ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే పలు ఆదేశాలు,ఇల్లందు పురపాలకం పరిధిలోని బుగ్గవాగు పై ఇరువైపుల చెపట్టిన రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించి 03,04,05 వార్డుల గుండా ప్రవహిస్తున్న బుగ్గ వాగు కు ఇరువైపులా నూతనంగా రిటైనింగ్ వాల్ మంజూరు కావడంతో ఈరోజు ఇరిగేషన్ అధికారులతో కలిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బోళ్ళ సూర్యం,3వ వార్డ్ కౌన్సలర్ అజ్మీర వంశీ,కో ఆప్షన్ సభ్యులు మదుగు సాంబమూర్తి నాయకులు రవి శంకర్,కమిషనర్ సందీప్,ఎఈ రాజు,ఇరిగేషన్ ఉన్నత అధికారులు తదితరులు ఉన్నారు.?

రైతు భరోసా ఒక డ్రామా పథకం సామాన్య ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గిరిజన నాయకుడు గుగులోతు నీలా హేమ్లా నాయక్

గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు తెలంగాణ రాష్ట్రంలో పాలనలో రైతు భరోసా పథకం ఒక డ్రామాగా మారిందని. హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. గుగులోతు నీలా హేమ్లా నాయక్ విమర్శించారు. ప్రస్తుతం యాసంగికి సంబంధించిన రైతు భరోసా ఇస్తారో లేదో ప్రభుత్వం తక్షణమే స్పష్టం చేయాలని కరువు నేపథ్యంలో రైతులకు ఇచ్చే సహాయం పై సమగ్ర ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ హాయంలో గర్వంగా బ్రతికిన రైతన్న నేడు సహాయం కోసం ఎదురుచూసే దినస్థితికి చేరాడని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరత. విద్యుత్ కోతల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా. పత్తి. వరి. మొక్కజొన్న. కందుల వంటి పంటలు. ఎండిపోయాయని దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా దండారి (గుస్సాడి) ఉత్సవాలు -- గిరిజనులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



సికె.న్యూస్. అదిలాబాద్:ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ లిబోరంచు శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅల్లూరి సంజీవ రెడ్డి , స్టేట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ లిదుర్గం శేఖర్ ఆదిలాబాద్ జిల్లా: బజార్ హత్నూర్ మండలంలోని అనంతపూర్ (పంగడి) గ్రామంలో ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన దండారి (గుస్సాడి) ఉత్సవాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు హాజరై గిరిజన సోదరులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముందుగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దండారి (గుస్సాడి) సంప్రదాయ నృత్యాల్లో స్వయంగా పాల్గొని గిరిజన కళాకారులతో కలిసి నృత్యం చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గ్రామస్తులతో కలిసి విందు భోజనంలో పాల్గొని వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు.

విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, కళలకు నిలయమైన ఆదిలాబాద్ జిల్లా గిరిజన పల్లెలు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా నిలుస్తున్నాయి. తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ఆచారాలు, కట్టుబాట్లు, సంప్రదాయ కళలను ఆదివాసీ సమాజం నేటికీ ఎంతో వైభవంగా కొనసాగిస్తూ తమ సంస్కృతిని కాపాడుకుంటోంది.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ...

దండారి (గుస్సాడి) ఉత్సవాలు కేవలం పండుగలు మాత్రమే కాదని, అవి ఆదివాసీల తరతరాల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీకలని అన్నారు. ఆదివాసీ కళలు, ఆచారాలు, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని, వాటిని భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు గిరిజన కళాకారులను ప్రోత్సహించి, వారి కళలకు తగిన గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతపూర్ (పంగడి) గ్రామంలో గిరిజన సోదరులతో కలిసి ఈ సంప్రదాయ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, గిరిజనుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు ఉంటుందని డా. నరేష్ జాదవ్ గారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు కల్లెం విఠల్ గారు, వైస్ ప్రెసిడెంట్ రాథోడ్ రమేష్ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ రావు బజార్ హత్నూర్ మాజీ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్ గారు, గిర్నూర్ సర్పంచ్ దినేష్ గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందు గారు,గుడిహత్నూర్ మాజీ అధ్యక్షులు అంకత్ రవి ,జిల్లా మీడియా కమ్యూనికేషన్ జితేందర్ గారు,బోరజ్ ఎస్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు పొట్ట అశోక్ , గుడిహత్నూర్ ఉపాధ్యక్షులు మొయితే మారుతీ గుడిహత్నూర్ స్పాక్స్ పర్సన్ ఆడే జైపాల్ గారు,పోలె విష్ణు, సూర్యవంశీ పాండురంగ్, గంగాధర్, ఉత్తమ్, జగన్, సందీప్, గణేష్, దేవన్న, బాబా రావు, మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్న భీమిడి మహేందర్ రెడ్డి

పాఠశాల, దేవాలయ నిర్మాణాలకు సొంత నిధులతో ఆర్థిక సహాయం -- దీపావళి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 8.వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిడి మహేందర్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. దీపాల వెలుగులు ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా భావిస్తూ భీమిడి మహేందర్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల భవన నిర్మాణానికి, దేవాలయ నిర్మాణానికి సొంత నిధులు అందిస్తూ గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. విద్యాభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మంచి భవిష్యత్తు లభిస్తుందని, దేవాలయాల నిర్మాణం ద్వారా భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతాయని పేర్కొన్నారు. పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. వర్కటుపల్లి గ్రామంతో పాటు వలిగొండ మండల, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ మరోసారి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రభుదేవ్ కి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో స్వర్ణ పతకం



సీకే న్యూస్ నవంబర్ 7 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్న ప్రభుదేవ్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి గంగారపు ప్రభుదేవ్ క్రీడారంగంలో అద్భుత ప్రతిభ కనబరిచాడు.

ఖమ్మంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెం విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

ఈ విజయంతో నవంబర్ 11వ తేదీన మధ్యప్రదేశ్‌లో జరగనున్న ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున 400 మీటర్స్ రిలే లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నాడు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అన్నాల శ్రీనివాస్, అధ్యాపక బృందం ప్రభుదేవ్‌ను అభినందించి, జాతీయస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి కళాశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడలు కేవలం మానసిక, శారీరక ఉల్లాసానికే పరిమితం కాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి, కెరీర్ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఉన్నత విద్యలో ప్రత్యేక అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని దేశ ప్రతిష్ఠను పెంపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుదేవ్ తండ్రి గంగారపు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, వెంకట్, గణేష్, సదానందం, రవళి, వేణు, చంద్రమౌళి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

చేగుంట మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు,

- జీవితాలలో చిరునవ్వులు చిగురించాలి,
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్,



సీ కే న్యూస్ చేగుంట :చేగుంట: దీపావళి పర్వదినం సందర్భంగా చేగుంట మండల ప్రజలందరికీ చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వంతో కలిసిమెలిసి ఉండాలని, సంప్రదాయ దీపావళిని పర్యావరణహితంగా జరుపుకోవాలని వారు కోరారు,ఎ

బాహాటం వేదకుమారి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర నవంబర్ 07 (సికె న్యూస్)మధిర పట్టణంలోని లడక్ బజార్‌లో ఈరోజు బాహాటం వేదకుమారి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మధిర పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై బాహాటం వేదకుమారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, జాకీర్ హుస్సేన్, తోట సాయి, మోదుగు బాబు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

వలిగొండ మండల పరిధిలో పలు గ్రామాలలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం -- సమాఖ్య ఆధ్వర్యంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 7.యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సంగం గ్రామంలో ఐకేపీ కేంద్రం--1, సంగం ఐకేపీ కేంద్రం--2, వర్కుడుపల్లి, గోకారం, జా లుకాలువ, గొల్లపల్లి, భూర్లగడ్డ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.సంబంధిత గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో, ఏపీఎం సమక్షంలో, సీసీ సిబ్బంది పర్యవేక్షణలో ఈ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఐకే పి సెంటర్లో ఒకటిలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి రైతులు కీసరి రామ్ రెడ్డి కాసుల కృష్ణ కందుల తానేష అధ్యక్షులు భార్గవి నీరజ సరిత శ్రీరామ్ అన్నపూర్ణ ఐకెపి సెంటరు టు లో పాల్గొన్న అధ్యక్షులు ధనలక్ష్మి రేఖ లింగమ్మ శ్రీలత వర్కుడుపల్లి ఐకెపి సెంటర్ లో పాల్గొన్న సర్పంచ్ సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి అధ్యక్షులు వసుమతి భాను రేఖ ఉప్పలమ్మ నిర్మల మన్నెమ్మ ముత్యాలు వనజ సులోచన పార్వతమ్మ గోకారం ఐకెపి సెంటర్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నూతి ఇందిరా రమేష్ అధ్యక్షులు చెరుకు తిరుపతమ్మ వసంత వైష్ణవి ఇందిరా అశ్విని రమ్య పద్మ కవిత జాలు కాలువ ఐ కే పి సెంటర్లో పాల్గొన్న సర్పంచ్ మద్దాల మంజుల సందీప్ అధ్యక్షులు మార్కెట్ సిబ్బంది బోర్ల గడ్డ ఐకెపి సెంటర్లో గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు అధ్యక్షులు పార్వతమ్మ ఝాన్సీ రమాదేవి మచ్చు రాణి సంధ్యారాణి అంజలి రమణారెడ్డి రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైరా స్విమ్మర్ వూరుకొండ శ్రీనివాసరావు దశదినకర్మకు హాజరైన మధిర స్విమ్మర్స్



మధిర నవంబర్ 07(సికె న్యూస్)

ఇటీవల అకాల మరణం చెందిన వైరా స్విమ్మింగ్ మిత్రులు వూరుకొండ శ్రీనివాసరావు దశదినకర్మకు హాజరైన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు మాట్లాడుతూ వారు వైరాలో ఎంతోమందికి స్విమ్మింగ్ నేర్పించిఅందరితోకలుపుగోలుగా ఉంటూ మధిర స్విమ్మింగ్ సభ్యులందరికీ ఎంతో చిరపరిచితులు వారు లేని లోటు తీర్చలేనిది అని వారి అకాల మరణం మమ్మల్ని బాధించింది అని అన్నారు.

పరుచూరి గార్డెన్స్ లో జరిగిన వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పములతో ఘనమైన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అందరితో కలుపుగోలుగా ఉంటారు అని సభ్యులు జంగా శ్రీనివాస్ రెడ్డి కట్ట పూర్ణచంద్రరావు వెలివేల శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనమైన నివాళి అర్పించి వారి లేని లోటు మాకు ఎప్పటికీ ఎవరు తీర్చలేరు అని అన్నారు

ఈ కార్యక్రమంలో వైరా మిత్రులు ఊరుకొండ వెంకటేశ్వరరావు (స్టెలో) రవి తదితరులు పాల్గొన్నారు

.దెందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలలో పాల్గొనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..



మధిర నవంబర్ 07(సికె న్యూస్)మధిర మండలం లో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి సంబరాలను నిర్మాణం పూర్తయిన నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకోవాలని పిలుపునివ్వడంతో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దెందుకూరు గ్రామంలోని లబ్ధిదారింట్లో జరిగే ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనన్నారు....

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహన దినోత్సవం



మధిర నవంబర్ 07 (సికె న్యూస్) మధిర మండలం పీహెచ్ సీ దెందుకూరు వైద్య అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా మధిర 12వ వార్డు గాంధీ బొమ్మ సెంటర్ నందు ప్రజలను సమావేశ పరచి క్యాన్సర్ వ్యాధిపైసంపూర్ణముగా వివరించినారు. ప్రధానంగా ఆడవారిలో రొమ్ము క్యాన్సర్ పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి అని వివరించారు. ప్లాస్టిక్ వస్తువుల్లో ఆహార పదార్థాలు వాడ రాదని. మాడిన ఆహార పదార్థాలు తినకూడదు అని, వంటనూనెలు ఎక్కువ సార్లు పదే పదే కళాయిలో కాగిననూనె మరలవాడకూడదు అని నాటు నిల్వ పచ్చళ్ళు ఎక్కువ తినకూడదుఅని రోటి పచ్చళ్ళు తాజాగా నూరు కొని తినాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి (ఇ/0 మోదుగు బాబు), కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఆశ నోడల్ పర్సన్ సీనియర్ ఎఎన్ఎమ్ వంగూరి విజయ్ కుమారి, ఎఎన్ఎమ్ జె విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు సమీప, రజిని, మార్తమ్మ, లక్ష్మి, ఆ ప్రాంతం కాలనీ పెద్దలు శిల్పకళాకారుడు కటుకూరి శ్యామారావు, అంగన్వాడీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతికి చిరునామాగా ఇందిర మహిళా డెయిరీ (గేదల) పథకం

- అధికారుల కమిషన్ల కక్కుర్తితో దళారులకు ఆర్థిక స్వావలంబన మారిన గేదల పథకం...
- పలు లబ్ధిదారుల గేదలు,దూడలు మృతి
- గేదెల కొనుగోళ్ల అవినీతిపై కలెక్టర్ విచారణ చెయ్యాలి.



మధిర నవంబర్ 07(సికె న్యూస్) మద్దాల ప్రభాకరరావు

సిపిఎం మండల కార్యదర్శి

తహశీల్దార్ కు సిపిఎం వినతి పత్రం. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, పాడి పరిశ్రమ అభివృద్ధి ధ్యేయంగా 'ఇందిరా మహిళా డెయిరీ పథకం' ను మహిళలను పాడి పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ఈ పథకాన్ని మధిర నియోజకవర్గంలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారని ఇట్టి పథకంలో నాణ్యతలేని గేదలు లబ్ధిదారులకు అంటగట్టడం వల్ల లబ్ధిదారుల పలువురి గేదలు,దూడలు మృతి చెందాయని ఈ అవినీతిపై కలెక్టర్ సమగ్ర విచారణ చేయాలని ఎర్రుపాలెం మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ ఎలిజబెత్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్‌లి మాట్లాడుతూ పథకం లో మహిళలు చేరాలంటే 2200 చెల్లించి లబ్ధిదారులుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటన చేస్తే వేలాది మంది మహిళలు డబ్బులు చెల్లించి పథకంలో చేరిన పథకం అమలకు సంవత్సరాల పాటు కాలయాపన చేసి పథకం ప్రారంభించాక రాజకీయ జోక్యంతో ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని అభాసపాలు చేశారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు విమర్శించారు.ఈ పథకంలో డబ్బులు చెల్లించిన ప్రతి మహిళకు లబ్ధి చేకూరాలని డిమాండ్ చేశారు.ఇందిర మహిళా డెయిరీ (గేదల) కొనుగోళ్ల వ్యవహారం అవినీతికి చిరునామాగా మధ్యవర్తుల జోక్యం, కొనుగోలు కేంద్రాల మార్పు, కమిషన్ల బేరసారాలతో లబ్ధిదారులకు సబ్సిడీ పోను 50 వేల నుండి 1,30,000 లక్ష ముప్పై వేల వరకు లబ్ధిదారుల చేతుల నుంచి చెల్లించిన నాణ్యతలేని గేదెలను లబ్ధిదారులు గా ఉన్నా మకు అంట అంటగట్టారని ఇంటికి వచ్చాక గేదలు పాలు ఇవ్వట్లేదని అనారోగ్య పాలయ్యాయని గేదలు, దూడలు దారి మధ్యలో ఇంటికి వచ్చాక చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గేదల, దూడలు మృతి చెందిన లబ్ధిదారులకు 100% వంద శాతం పూర్తి ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని నిబంధనలకు విరుద్ధంగా బాధ్యత రహితంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు నాణ్యమైన గేదెలు అందేలా చూడాలని వెంటనే కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య నాగులవంచ వెంకట్రామయ్య నక్క పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.?

బాహాటం యాదమ్మకు బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి



మధిర నవంబర్ 07(సికె న్యూస్)మధిర మున్సిపాలిటీకి చెందిన బాహాటం యాదమ్మ దశదిన ఖర్మలకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన మహాదేవపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు , బిఆర్ఎస్ సీనియర్ మొండితోక జయకర్ మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొఠారి రాఘవ గారు, స్వామి గారు .

పందిళ్ళపల్లిలో గ్రామంలో విద్యుత్ స్తంభాల.పనుల ప్రారంభం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, నవంబర్ 07: ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల సమీపంలో నూతన విద్యుత్ లైన్ల (జుఱ్వఅంఅశీఅ గ్రాశీశ్రీవం) పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులతో ఈ పనులను చేపట్టారు.గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి, లో-వోల్టేజీ ఇబ్బందులను అధిగమించడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ. 20.04 లక్షల బడ్జెట్‌ను కేటాయించారు. ఈ నిధులతో గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల మరియు దూరంగా ఉన్న ఇళ్ళకి స్తంభాలను ఏర్పాటు చేసే పనులను ఈరోజు అధికారికంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ, వత్సవాయి జానకిరాములు, ఉప సర్పంచ్ మేకల కల్పన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగ సూరా రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.
వీరితో పాటు ఎన్పీడీసీఎల్ (వీూణజూ) బోనకల్ ఏడీఈ (ూణజు), నాగులవంచ ఏఈ (ూజు), సంబంధిత కాంట్రాక్టర్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు ఈ పనుల ప్రారంభోత్సవంలో భాగస్వాములయ్యారు. గ్రామాభివృద్ధికి మరియు విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బాణాసంచా దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

సిగరెట్, బీడీలు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్ఐ జి. నరేష్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని: దీపావళి సందర్భంగా బాణాసంచా దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చింతకాని ఎస్ఐ జి. నరేష్ సూచించారు. బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
దుకాణాల వద్ద ఇసుక, నీటి డ్రమ్ములను అందుబాటులో ఉంచుకోవాలని, అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే నియంత్రించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దుకాణాల సమీపంలో ఎవరూ సిగరెట్, బీడీలు తాగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాణాసంచా దుకాణాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించినా, భద్రతా ప్రమాణాలు పాటించకపోయినా సంబంధిత దుకాణదారులపై చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దుకాణదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు

28 వార్డ్ లో అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మల నరసింహ యాదవ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల పట్టణంలోని 28వ వార్డు అంగన్వాడీ కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను, వాటి ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేశారు. పిల్లలకు ఎలాంటి హాని కలగకుండా నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.అలాగే ప్రతి వారం ఒక్కో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహిస్తానని, ముందస్తు సమాచారం లేకుండా సడన్ విజిట్స్ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ చంద్ర శేఖర్ , సీనియర్ నాయకులు వంట బాస్కర్. మధు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.చిన్నారుల ఆరోగ్యం, భద్రత మనందరి బాధ్యత. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుంది.

వలిగొండలో బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ఘన స్వాగతం

- పాల్గొన్న టిఆర్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న.
- బీసీలంతా ఐక్యంగా రాజ్యాధికారం సాధించాలి -- టీ ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి పిట్టల శంకర్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 7.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. టీ ఆర్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల శంకర్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్టల శంకర్ మీడియాతో మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా బీసీలు ఇతరులకు ఓట్లు వేస్తూ మోసపోతున్నారని అన్నారు. ఇకనైనా బీసీ బిడ్డలు తమ రాజకీయ హక్కులపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే బీసీలంతా సంఘటితంగా ముందుకు రావాలని పేర్కొన్నారు. రాజకీయంగా బీసీలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పాదయాత్రకు మండల కేంద్రంలో బీసీ నాయకులు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాళం వేసినవి ఇల్లే టార్గెట్ గా దొంగని పట్టుకునే షాద్నగర్ పోలీసులు



షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 07 : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. తాళం వేసిన ఇంట్లో చోరీ చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.ఈశ్వర్ కాలనీకి చెందిన రమేష్, అనారోగ్యంతో ఉన్న మేనమామను హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లి, ఇంటికి తాళం వేసి వెళ్లాడు. అక్టోబర్ 2న తిరిగి వచ్చి చూడగా తాళం పగలగొట్టి, బీరువాలోని బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయి. ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, సాంకేతిక ఆధారాలతో నవంబర్ 7న జగానాథ ప్రభు (32) ను అరెస్ట్ చేశారు.నిందితుడు ప్రహరీ దూకి లోపలికి వెళ్లి, ఇనుప రాడ్డుతో తాళాలు, బీరువా పగలగొట్టి చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతడి నుంచి బంగారు చెవి కమ్మలు, గొలుసులు, నల్లపూసల దండ, బ్రేస్‌లెట్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.సీ ఐ సీతారాం సీపీ తరుణ్ జోషి, డీసీపీ శిరీష రాఘవేంద్ర,ఏసీపీ,లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో సీ ఐ సీతారాం, క్రైమ్ డీఎస్ఐ శివరెడ్డి, హెచ్‌సి రవీందర్, కానిస్టేబుల్ మోహన్ కేసును ఛేదించారు.

బాహటం యాదమ్మకు మొండితోక
సుధాకర్ ఘన నివాళి



మధిర మున్సిపాలిటీకి చెందిన బాహాటం యాదమ్మ దశదిన ఖర్మలకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన మొండితోక సుధాకర్

పొద్దుటూరు గ్రామంలో మామిళ్ళపల్లి వెంకటలక్ష్మి శ్రీనివాస్ ఆనంద నిలయములో

సప్తమి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభంగా నిర్వహించారు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీమతి మామిళ్ళపల్లి వెంకటలక్ష్మి శ్రీనివాస్ ఆనంద నిలయంలో భవాని శంకర స్వామి వారి సప్తమి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య అశేష జనవాహిని మధ్య కనుల విందుగా జరిగిన దృశ్యం ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు దీవెనలు పొందారు తదనంతరం
శ్రీ ఆదిపరాశక్తి భక్త బృందం వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

నూతన ఓటర్ల ప్రత్యేక కార్యక్రమంపై
రాజకీయ పార్టీల సమావేశం



నవంబర్ (07) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన ఓటర్ల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి, ఎంఐఎం నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు మోహిత్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఓటర్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సమావేశాన్ని నాయబ్ తహసీల్దార్లు రాజు పటేల్, ఈశ్వర్ నిర్వహించగా, ఎలక్షన్ ఇంచార్జ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

- ముగ్గురు నిందితుల పట్టివేత..
- రూ.3 లక్షల విలువైన 6 బైక్‌లు స్వాధీనం
- ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల చోరీలకు పాల్పడిన నిందితులు
- రామచంద్రపురం క్రైమ్ టీమ్ చాకచక్యంతో నిందితులకు చెక్



రామచంద్రపురం:, నవంబర్ 07(సి కె న్యూస్ ప్రతినిధి):ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను రామచంద్రపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రామచంద్రపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ ప్రత్యేక నిఘా, చాకచక్యంతో ఈ దొంగతనాల వ్యవహారాన్ని ఛేదించింది.

పోలీసుల వివరాల ప్రకారం.. ఒకే కాలనీకి చెందిన ముగ్గురు యువకులు కలిసి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నారు. హ్యాండిల్ లాక్ వేయకుండా ఉన్న వాహనాలను గుర్తించి, మరో ద్విచక్ర వాహనం సహాయంతో వాటిని తరలించి దొంగిలించేవారు. అనంతరం దొంగిలించిన వాహనాలను నిర్మానుష్య ప్రాంతంలో దాచిపెట్టి, విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. చెడు అలవాట్లు, విలాసవంతమైన జీవనశైలికి డబ్బు సమకూర్చుకోవడమే దొంగతనాలకు ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు.

ఈ కేసులో సర్ఫరాజ్ అలియాస్ సప్పు (25), మహమ్మద్ గౌస్ (20), సయ్యద్ ముస్తఫా అలియాస్ అయాన్ (18)లను నవంబర్ 7వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు రామచంద్రపురం క్రైమ్ నంబర్ 660/2026, సెక్షన్ 305(ఎ) దీచీూ కింద అరెస్టు చేశారు.స్వాధీనం చేసుకున్న ఆరు ద్విచక్ర వాహనాలు రామచంద్రపురం, పటాన్‌చెరు, సంగారెడ్డి రూరల్, రాజేంద్రనగర్, ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసులకు సంబంధించినవిగా పోలీసులు గుర్తించారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించనున్నట్లు తెలిపారు.

ఈ అరెస్టు రామచంద్రపురం డివిజన్ ఏసీపీ సీహెచ్.వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో, రామచంద్రపురం ఇన్‌స్పెక్టర్ జి. లాలూ నాయక్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జె. శ్రీకర్ బాబు మార్గదర్శకత్వంలో క్రైమ్ సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమ్మిడి స్వామి మఠం నందిన్నె బ్రహ్మోత్సవాలు 17వ(జాతర) పోస్టర్ ను ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు త్వరలో జరగబోయే కె.టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమ్మిడి స్వామి మఠం నందిన్నె బ్రహ్మోత్సవాలు 17వ(జాతర) పోస్టర్లు ను , ఆహ్వానం పత్రిక ను లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు...

ఎమ్మెల్యే మాట్లాడుతూ .....

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమ్మిడి స్వామి మఠం నందిన్నె బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, నాగేంద్ర యాదవ్, రంగా రెడ్డి, నందిన్నె మహాదేవ్, మఠం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా నిండాలి.

కొండాపురం గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు ఏడు



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవి అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. గ్రామంలో ఐకమత్యం, అభివృద్ధి, ప్రశాంతత వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కొండాపురం గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలతో సహా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నిండాలని అన్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని మరోసారి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నతనంలో చదువుకున్న బడిని ఆధునికంగా తీర్చి దిద్దిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్

- మిత్రుడి కోరిక.. ఎమ్మెల్యే సంకల్పం..
- రూ.2 కోట్లతో పాఠశాల నిర్మాణం!
- మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 07 రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో చిన్ననాటి స్నేహం.. చదువుకున్న పాఠశాలపై మమకారం.. మిత్రుడి కోరికను నెరవేర్చాలన్న సంకల్పం వెరసి రూ.2 కోట్ల వ్యయంతో నూతన పాఠశాల నిర్మాణానికి దారితీశాయి. నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న ఈ ఆసక్తికర పరిణామాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భావోద్వేగంతో పంచుకున్నారు. తన మిత్రుడు ధార యాదయ్యతో కలిసి ఇదే పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నానని, తమ ఇద్దరి జ్ఞాపకాలు ముడిపడిన ఈ బడిని అభివృద్ధి చేయాలన్న మిత్రుడి కోరిక మేరకు రూ.2 కోట్లతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. తన చిన్ననాటి మిత్రుడు ధార యాదయ్య పట్టుబట్టి మరీ ఈ పాఠశాల నిర్మాణానికి కృషి చేశారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పరిచయం చేస్తూ చెప్పడంతో అక్కడున్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు. మంత్రి చేతుల మీదుగా తాము చదువుకున్న పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించడం తన జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందని శంకర్ భావోద్వేగంగా పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రారంభించిన భవనాన్ని మరింత అభివృద్ధి చేసి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో,తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రానివం అని చెప్పిన మంత్రి



- సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు బ్రేక్..
- మంత్రి ప్రకటనతో 60 గ్రామాలకు ఊరట!
- "సిద్దాపూర్‌కు డంప్‌యార్డు రానివ్వం".. మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ
- సమస్యను ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- పట్టువదలని ప్రయత్నాలకు ఫలితం
- వంద రోజులకు పైగా సాగుతున్న ప్రజా ఉద్యమానికి కీలక మలుపు
- షాద్‌నగర్ రాజకీయాల్లో కీలక మలుపు

షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 07 : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో సిద్దాపురం గ్రామం పరిధిలోని డంపింగ్ యార్డ్ ఒక సమస్యను గుర్తించడం ఒక ఎత్తయితే.. దానికి పరిష్కారం చూపించే దిశగా అధికార యంత్రాంగాన్ని కదిలించడం మరో ఎత్తు. ప్రజల ఆందోళనను అర్థం చేసుకుని, వారి పక్షాన నిలబడి ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపించేందుకు కృషి చేస్తే ప్రజాప్రతినిధిగా దాని ఫలితం ఎలా ఉంటుందో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యవహారం మరోసారి చాటిచెప్పింది. హైదరాబాద్ నగరంలోని చెత్తాచెదారాలను గ్రామీణ ప్రాంతాలకు తరలించి పర్యావరణాన్ని కలుషితం చేసే ఎకో టౌన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 60 గ్రామాల ప్రజలు వంద రోజులకు పైగా పోరాటం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటన సిద్దాపూర్ గ్రామస్తులకు పెద్ద ఊరటనిచ్చింది. సిద్దాపూర్‌కు డంపింగ్ యార్డు రానివ్వబోమని మంత్రి స్పష్టం చేయడంతో ప్రజా ఉద్యమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సమస్య పరిష్కార దిశగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

కొత్తూర్ మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ శివారులో సుమారు 160 ఎకరాల భూమిలో ఎకో టౌన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ఇక్కడికి తరలించి రీసైక్లింగ్ చేసే ఆలోచనతో ప్రభుత్వం జీవో నంబర్ 641ను విడుదల చేసి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. అయితే ఈ నిర్ణయంతో సిద్దాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో ఆందోళన మొదలైంది. డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే భూముల విలువలు పడిపోవడంతో పాటు గాలి, నీరు కలుషితమై సుమారు 60 గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు

శనివారం నందిగామ మండలంలోని పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా సిద్ధపడి డంపింగ్ యార్డ్ అంశంపై స్పందిస్తూ అక్కడ డంపింగ్ యార్డ్ రానివ్వమని సృష్టించేశారు మంత్రి నోట నుంచి వచ్చిన ఈ ప్రకటనతో వందరోజులపై గా అదోలా చేస్తున్న సిద్దాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆశలు చిగురించాయి ఒకవైపు ప్రజా సంఘాలు ప్రతిపక్ష నాయకులు ఉద్యమానికి మద్దతుగా నిరసనలు కొనసాగిస్తుండగదా మరోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ పెద్దలతో నేరుగా చర్చలు జరుపుతూ సమస్యలను పరిష్కారం చూపే దిశగా చేసిన ప్రయత్నాలు ప్రార్ధన సంచరించాయి మంత్రి పొంగులేటి ప్రకటన చేస్తున్న సమయంలో అక్కడున్న నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే శంకర్ కృషికి అభినందిస్తూ హర్ష వ్యక్తం చేయడం విశేషం ప్రజల నుంచి వచ్చిన నిరసన ప్రభుత్వానికి చేరవేయడమే కాకుండా ముఖ్య మంత్రి సంబంధిత మంత్రుల స్థాయిలో చర్చించి సానుకూల ప్రకటన వచ్చేలా చేసిన ఎమ్మెల్యే సర్వకు కాంగ్రెస్ శ్రేణులకు అభినందనీయమని గ్రామస్తులు కోరుకున్నారు

నందిగామలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే శంకర్‌కు

- గజమాలతో ఘన స్వాగతం పలికిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 07: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో నందిగామ మండల పరిధిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మండల కేంద్రానికి చేరుకున్న మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు భారీ గజమాల వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో వారు పాల్గొన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం : హర్షణీయం

ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఆదివాసులకే కేటాయించాలి : ఆదివాసీ నవనిర్మాణ సేన మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్

వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీం

తెలంగాణలో ఇప్పటి వరకు ఉన్న ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి, ఎస్టీల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు ఇది కీలక ముందడుగు కావాలని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్ పేర్కొన్నారు.

ఉమ్మడి కమిషన్‌లో ఆదివాసీల సమస్యలు సకాలంలో పరిష్కారం కాలేదని, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆదివాసీ సమాజానికి శుభపరిణామమని తెలిపారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338-ఎ ప్రకారం ఏర్పాటయ్యే జాతీయ ఎస్టీ కమిషన్ తరహాలోనే, రాష్ట్రంలోనూ ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కులకు రక్షణ కవచంగా నిలవాలని కోరారు.

ఆర్టికల్ 244(1), ఐదవ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీలకు ప్రత్యేక రక్షణలు, గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని, వాటి అమలును కొత్త కమిషన్ నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

పెసా చట్టం - 1996 ప్రకారం గ్రామసభలకు ఉన్న అధికారాలు, అటవీ హక్కుల చట్టం - 2006 ప్రకారం ఆదివాసీలకు దక్కాల్సిన వ్యక్తిగత, సామూహిక హక్కులు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి అమలుపై కమిషన్ ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీ భూములను ఆదివాసీయేతరులకు బదలాయించడం నిషేధమని, అయినా అన్యాక్రాంతం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ భూములను తిరిగి ఆదివాసీలకు అప్పగించేలా కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం - 1989 ప్రకారం ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, వివక్ష, దోపిడీ, అన్యాయాలపై వెంటనే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

అటవీ హక్కుల చట్టం - 2006, పెసా చట్టం - 1996 అమలుతో పాటు, పోడు భూముల సమస్య పరిష్కారం, విద్య, ఉద్యోగ, వైద్య రంగాల్లో ఆదివాసీల వెనుకబాటుతనం తొలగింపుపై కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ప్రత్యేక కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులు ఉంటారని ప్రభుత్వం ప్రకటించడం స్వాగతించదగిన విషయమన్నారు. అయితే చైర్మన్‌గా ఆదివాసీ తెగకు చెందిన వారికే అవకాశం కల్పిస్తేనే ఆదివాసీల సమస్యలు, జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాజ్యాంగ హక్కులపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరని అన్నారు.

కాబట్టి చైర్మన్ పదవిని అర్హత, సామర్థ్యం, సామాజిక నిబద్ధత కలిగిన ఆదివాసీ వ్యక్తికే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల కోసం ఏర్పాటు చేసే కమిషన్‌లో ఆదివాసీలకే ప్రాతినిధ్యం, నాయకత్వం కల్పించడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

కొత్త కమిషన్‌కు ఉండాల్సిన ప్రధాన బాధ్యతలు:

- ఆర్టికల్ 338-ఎ ప్రకారం ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి.
- ఆర్టికల్ 244(1), ఐదవ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చట్టాల అమలును పర్యవేక్షించాలి.
- పెసా చట్టం - 1996, 1/70 చట్టం అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి.
- అటవీ హక్కుల చట్టం - 2006 ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇప్పించాలి.
- ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం - 1989 ప్రకారం దాడులు, వివక్షపై విచారణ జరిపించాలి.
- ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాలు కల్పించేలా సూచనలు చేయాలి.



- సంస్కృతి, భాష, సంప్రదాయాల పరిరక్షణకు, సంక్షేమ ఫలాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి.

కొత్త కమిషన్ కేవలం పరిపాలనా వ్యవస్థగా కాకుండా ఆదివాసీ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. కమిషన్‌లో ఆదివాసీ మేధావులు, విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, సామాజిక ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

ఆదివాసుల కోసం ఏర్పడే కమిషన్‌కు ఆదివాసీలే నాయకత్వం వహించాలి. ఆదివాసుల సమస్యలను అర్థం చేసుకునే వారికే బాధ్యతలు అప్పగించాలి. అప్పుడే కమిషన్ ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తూ, చైర్మన్ పదవిని ఆదివాసీ వ్యక్తికే కేటాయించి ఆదివాసీ సమాజానికి తగిన గౌరవం, ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పేదవారి ఇంట్లో నిజమైన దీపావళి

గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

గద్వాల పట్టణంలో మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకలు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లి

వేడుకల్లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు లి

ఈరోజు గద్వాల పట్టణంలోని 22వ వార్డ్ తెలుగు పేటలో నందు ఇందిరమ్మ ఇంట్లో లబ్ధిదారులు శ్రీమతి తెలుగు పల్లవి శ్రీ నాగన్న మరియు శ్రీమతి తెలుగు సూజాత తిరుమలేష్ దంపతుల ఇందిరమ్మ ఇంట్లో లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి స్వయంగా వెళ్లి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి " లిమన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" వేడుకల్లో పాల్గొని దీపావళి సంబరాలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎమ్మెల్యే దీపావళి కానుకను అందజేశారు ..

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే అధికారులు ప్రజాప్రతినిధులు దీపావళి వేడుకలు నిర్వహించారు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

గద్వాల నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ ఉ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు .

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మన ఇందిరమ్మ ఇల్లు లలో దీపావళి పండగ వేడుకలు

పేద ప్రజల సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సాకారం కావడం జరిగింది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి దశలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్లలో 2,000కు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.

చీకటిని తరిమికొట్టి వెలుగులు నింపి దీపావళి పండుగ

పేద ప్రజలు సొంతింట్లో దీపావళి జరుపుకుంటున్న ...

దీపావళి పండగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకోవడం జరుగుతుంది తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ లతా వంట భాస్కర్, సత్యం, మాజీ కౌన్సిలర్ మురళి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు గోవిందు కురుమన్న రిజ్వాన్, వెంకటేశ్వర్ రెడ్డి , ఇలియాస్, మోసిన్,ధర్మ నాయుడు, కొత్త గణేష్, వీరేష్, రాజు, పరశు రాముడు, వెంకటేష్ ఇందిరమ్మ ఇల్లు అధికారులు, మున్సిపల్ కమిషనర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే ధ్యేయం: 226 నల్లగండ్ల డివిజన్ దీ=వా కార్పొరేటర్ అభ్యర్థి రాగం హరిశంకర్ యాదవ్



సీకే న్యూస్ ప్రతినిధి: బొర్రా రాజు శేరిలింగంపల్లి నియోజకవర్గం

నల్లగండ్ల డివిజన్ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా దీ=వా పార్టీ తరపున 226 నల్లగండ్ల డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా రాగం హరిశంకర్ యాదవ్ పోటీలో నిలిచారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటూ, ప్రజాక్షేత్రంలో నిరంతరం అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.

రాజకీయ వారసత్వం ఉ మార్గదర్శకత్వం

రాగం హరిశంకర్ యాదవ్‌కు రాజకీయాలు, ప్రజాసేవ కుటుంబ నేపథ్యం నుంచే వచ్చాయి.

బాబాయి గారి వారసత్వం: గచ్చిబౌలి డివిజన్ మాజీ వార్డు మెంబర్ శ్రీ రాగం జంగయ్య యాదవ్ గారిని బాబాయిగా కలిగి ఉన్న హరిశంకర్ యాదవ్, వారి ప్రజాసేవా మార్గాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నారు.

గురువు గారి మార్గదర్శకత్వం: దీ=వా పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమ్మరిశెట్టి సాయిబాబా గారి ప్రియ శిష్యుడైన హరిశంకర్ యాదవ్, వారి రాజకీయ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యలపై చురుగ్గా పనిచేస్తున్నారు.

నల్లగండ్ల ఖజ= డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ప్రత్యేక దృష్టి

నల్లగండ్ల పరిధిలోని ఖజ= డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నివసిస్తున్న పేద కుటుంబాల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి రాగం హరిశంకర్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అక్కడ మౌలిక వసతులు కల్పించడం, మంచి నీటి సదుపాయం, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం మరియు పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. లబ్ధిదారులకు, పేద ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా నిలిచేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేశారు.

నల్లగండ్లలో విస్తృత సేవా కార్యక్రమాలకు ప్రణాళికలు

ప్రజలకు అండగా నిలవడమే ధ్యేయంగా రాగం హరిశంకర్ యాదవ్ నల్లగండ్ల డివిజన్‌లో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ, రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ముందుకు రావడానికి సంపూర్ణ సిద్ధంగా ఉన్నారు:

యువత ఉ విద్యార్థులకు చేయూత: పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సాయపడటం, యువత కోసం ఉపాధి-క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం.

ఆరోగ్య ఉ స్వచ్ఛంద సేవలు: ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, నిరుపేదలకు అత్యవసర వైద్య సాయం మరియు రక్తదాన శిబిరాలను నిర్వహించడం.

మౌలిక సమస్యలపై తక్షణ స్పందన: కాలనీలు, బస్తీల్లో ఎదురయ్యే సమస్యలను తక్షణమే గుర్తించి, స్వయంగా ముందుండి పరిష్కరించడం.

ప్రజా సంక్షేమంలో అగ్రతాంబూలం: సామాజిక, ఆధ్యాత్మిక మరియు సంక్షేమ రంగాలలో డివిజన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆయన నిరంతరం సిద్ధంగా ఉన్నారు.

నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి ప్రణాళికలు

రహదారులు ఉ డ్రైనేజీ: అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ.

పారిశుధ్యం ఉ పరిశుభ్రత: చెత్త సేకరణ వ్యవస్థను వేగవంతం చేయడం మరియు మెరుగైన వీధి దీపాల ఏర్పాటు.

ప్రజా అందుబాటు: ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసేలా 24/7 అందుబాటులో ఉండే సేవా వ్యవస్థ.

ప్రజల ఆదరణ ఉ విజయంపై ధీమా

రాగం హరిశంకర్ యాదవ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండే తత్వాన్ని చూసి నల్లగండ్ల డివిజన్ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ ఏకమై ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దృఢ నిశ్చయంతో ఉన్నారు. ప్రజాదరణ, దీ=వా పార్టీ శ్రేణుల అపూర్వ మద్దతుతో ఈసారి ఎన్నికల్లో ఆయన విజయం ఖాయమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

ఫిర్యాదులపై ఎస్ఈసీ నుంచి కనీస స్పందన లేదు

విజయవాడ:సీకే న్యూస్ ప్రతినిధి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలు.. చివరకు ఓ లెక్కింపుల్లో కూడా అంతులేని అరాచకాలకు పాల్పడుతున్న వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు టీజేఆర్ సుధాకర్ బాబు, మలసాని మనోహర్ రెడ్డి, నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. పరిషత్ ఎన్నికల కౌంటింగ్‌లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కి ఫిర్యాదు చేసిన అనంతరం వారు అక్కడే మీడియాతో మాట్లాడారు.

వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకోవడం, పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం, హౌస్ అరెస్టులు చేయడం ద్వారా అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. మరోవైపు వెన్నుపోటు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేల అనుచరులు, వారి కుటుంబ సభ్యులు కౌంటింగ్ కేంద్రాల్లోకి యథేచ్ఛగా ప్రవేశించి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. వీటన్నింటిపై ఎప్పటికప్పుడు ఎస్ఈసీకి ఫిర్యాదులు చేసినా సకాలంలో స్పందించకపోవడం దారుణమన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎస్ఈసీ, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను విస్మరిస్తోందని ఆక్షేపించారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ పోలీసు వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని చెప్పారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, పార్టీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్ రెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఎ.నారాయణమూర్తి తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎవరెవరు ఏం మాట్లాడారంటే..:

వైయస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకున్నారు.

:టీజేఆర్ సుధాకర్‌బాబు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

మాజీ ఎంపీ తలారి రంగయ్య వంటి ప్రజాప్రతినిధిని కౌంటింగ్‌కు వెళ్లకుండా పోలీసులు నిర్బంధించిన విషయాన్ని ఉదయం 10 గంటలకే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రారెడ్డి, శిల్పా భువనేశ్వర్ రెడ్డిలను హౌస్ అరెస్ట్ చేయడం, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని అరెస్ట్ చేయడం, మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను నిర్బంధించడం వంటి ఘటనలపై ఉదయం 10.30 గంటలకే ఫిర్యాదులు పంపినా ఎన్నికల సంఘం స్పందించలేదు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, కటికలపూడి ఎంపీటీసీ స్థానం, అన్నమయ్య జిల్లా పీలేరు తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ కౌంటింగ్ ఏజెంట్లను అడ్డుకున్నారు. జగ్గయ్యపేటలో బైండోవర్ కేసులు ఉన్నాయనే కారణంతో ఏజెంట్లను అనుమతించకపోవడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం. మరోవైపు బాలకృష్ణ పీఏ శ్రీనివాసులు, బాలాజీతో పాటు అధికార పార్టీకి చెందిన పలువురు వ్యక్తులు కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను బెదిరించారు. పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేల అనుచరులు, కుటుంబ సభ్యులు కౌంటింగ్ కేంద్రాల్లో తిరుగుతున్నా పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదు. గుంటూరు జిల్లా పెదనందిపాడు నియోజకవర్గంలోని వెంగళపాలెం బ్యాలెట్ బాక్సుకు సంబంధించిన ఘటనలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమంగా కేసు పెట్టి రిమాండ్ చేయించారు. పోలింగ్ అధికారి బస్సు నుంచి బ్యాలెట్ బాక్సును కిందకు దించిన విషయాన్ని పోటీ చేసిన అభ్యర్థి గుర్తించి ప్రశ్నించారు. ఈ ఘటనపై సమాచారం అందడంతో అప్పిరెడ్డి అక్కడికి వెళ్లి నిరసన తెలిపారు. బ్యాలెట్ బాక్సును కిందకు దించడం తప్పేనని సంబంధిత పోలింగ్ అధికారి కూడా అంగీకరించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను న్యాయస్థానం దృష్టికి కూడా తీసుకెళ్లాం. అయినా అసలు ఘటనపై విచారణ జరపకుండా అప్పిరెడ్డిపైనే కేసు నమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిళ్లతోనే ఈ వ్యవహారం జరిగింది. బ్యాలెట్ బాక్సుల భద్రతపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, అక్రమాలను ప్రశ్నించకుండా చేయాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఈ ఘటనపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

అడుగడుగునా అధికార దుర్వినియోగం.

:మలసాని మనోహర్ రెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు

నామినేషన్ల దశ నుంచి స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ వరకు అధికార పార్టీ అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. వైఎస్సార్‌సీపీ కౌంటింగ్ ఏజెంట్లకు అన్ని అర్హతలు, అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ వివిధ సాకులతో కేంద్రాల్లోకి అనుమతించడం లేదు. ఆలూరు సహా పలు ప్రాంతాల్లో ఏజెంట్ ఫారాలు ఉన్నవారిని కూడా అడ్డుకున్నారు. కొన్ని చోట్ల పోలీసులే లాఠీచార్జి చేసి దాడులకు పాల్పడ్డారు. మరోవైపు టీడీపీకి చెందిన నాయకులు, ఎమ్మెల్యేల అనుచరులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి ప్రతిపక్ష ఏజెంట్లను భయపెడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు, పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేశారు.

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగి ఉంటే ప్రజల తీర్పు తమకు అనుకూలంగా ఉండదనే భయంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఇలాంటి నిర్బంధాలకు దిగుతోంది. పోలీసు, రెవెన్యూ వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు.

పోలీసులు, ఎన్నికల సంఘం ఘోరంగా విఫలం.

:నలమారు చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను మొదటి నుంచి అధికార పార్టీ తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేసింది. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను తొలగించడం, బీ ఫారాలు సమర్పించకుండా నిర్బంధించడం, అభ్యర్థులపై దాడులు చేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ రోజున ఓటు వేయడానికి వచ్చిన ప్రజలపై దాడులు, లాఠీచార్జీలు జరిగాయి. కౌంటింగ్ సమయంలోనూ అదే తరహా అక్రమాలు కొనసాగుతున్నాయి.

వెలుగుల దీపావళి.. ప్రతి ఇంటా ఆనందాలు.. పిల్లల భద్రతకు ప్రాధాన్యం: సర్పంచ్ చాపల మడుగు వీరబాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. దీపావళి పండుగ సందర్భంగా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరియాలని, గ్రామ ప్రజల మధ్య ఐకమత్యం, ప్రేమాభిమానాలు పెరగాలని అన్నారు.

పండుగ సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఈ దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందాన్ని అందించాలని, గ్రామ ప్రజలందరూ సురక్షితంగా, సంతోషంగా పండుగ జరుపుకోవాలని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆకాంక్షించారు.

జిల్లా స్థాయిలో మెరిసి రాష్ట్ర స్థాయికి ఎంపికైన గుమ్మడిదొడ్డి పాఠశాల విద్యార్థులు

వృథా నీటితో పచ్చని తోట - న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్న వినూత్న ప్రయోగం



సీకే న్యూస్, వాజేడు మండల ప్రతినిధి, షేక్ రహీం: (నవంబర్ 7, 2026):

32వ జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్ – 2026, ములుగు జిల్లా స్థాయి పోటీలలో వాజేడు మండల ఘనకీర్తిని చాటుతూ ఎంపీయూపీఎస్ గుమ్మడిదొడ్డి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.

అంతేకాకుండా జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై వాజేడు మండలానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఎం. హర్షవర్ధన్, ఎం. జీవన్ తేజ రూపుదిద్దిన "వృథా నీటితో పచ్చని తోట పెంపకం (గ్రే వాటర్ టు గ్రీన్ గార్డెన్)" అనే వినూత్న సైన్స్ ప్రదర్శన న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణంలో నీటి వృథాను అరికట్టడం, వినియోగించిన నీటిని తిరిగి మొక్కలకు సమర్థవంతంగా మళ్లించడం, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ లక్ష్యంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగం అందరి ప్రశంసలు అందుకుంది. జవహర్‌నగర్‌లోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు ఈ విశేష ఘనత సాధించారు.

మార్గదర్శక ఉపాధ్యాయులు డి. నాగార్జున నేతృత్వంలో విద్యార్థులు ప్రయోగాన్ని అత్యంత ఆకర్షణీయంగా రూపొందించి ప్రదర్శించారు.

మండల కీర్తిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిప్రసాద్, మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

జీవో నెం.3 రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

సీఎం పాలన రద్దు చేసి, గవర్నర్ పాలన కొనసాగించాలి : గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు పూనమ్ సాయి దొర డిమాండ్

వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీం

రాష్ట్రంలో ఆదివాసీ చట్టాలు రోజురోజుకూ అమలుకు దూరమవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముఖ్యమంత్రి పాలన రద్దు చేసి, గవర్నర్ పాలన కొనసాగించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు పూనమ్ సాయి దొర డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు స్వయంపాలన ఏర్పాటు చేయాలని కోరారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదవ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని, ఆదివాసీల ప్రయోజనాల పరిరక్షణకు గవర్నర్ ప్రత్యక్ష బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

ఎల్.టి.ఆర్. 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ భూములను ఆదివాసీయేతరులకు బదలాయించడం నిషేధమని, ఆ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెసా చట్టం – 1996 ప్రకారం గ్రామసభలకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయని, గ్రామసభ అనుమతి లేకుండా ఏ అభివృద్ధి పని, భూ బదలాయింపు జరగకూడదని స్పష్టం చేశారు. అటవీ హక్కుల చట్టం – 2006 ప్రకారం ఆదివాసీలకు దక్కాల్సిన వ్యక్తిగత, సామూహిక అటవీ హక్కులు, పోడు భూముల పట్టాలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాన్ని రద్దు చేయాలని గిరిజనేతరులు సుప్రీంకోర్టుకు వెళితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల తరఫున నేటి వరకు ఎలాంటి రీ-పిటిషన్ దాఖలు చేయకపోవడం ప్రభుత్వానికి ఆదివాసీలపై ఉన్న ప్రేమను తేటతెల్లం చేస్తోందని మండిపడ్డారు. జీవో నెం.3 రద్దు కావడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, గిరిజనేతరులు సుప్రీంకోర్టుకు వెళితే కనీసం ప్రభుత్వం నుండి రీ-పిటిషన్ కూడా వేయకపోవడం దారుణమని విమర్శించారు.

ఆదివాసీ చట్టాల రక్షణ కోసం, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం సీఎం పాలన రద్దు చేసి గవర్నర్ పాలనను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై గోండ్వానా సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టాలు ఉన్నా అమలు చేయని ప్రభుత్వం ఆదివాసీలకు అన్యాయం చేస్తోందని పేర్కొంది. ఈ సమావేశంలో మడకం సురేష్, రామారావు, కృష్ణ, సుజాత, పార్వతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



'బడ్జెట్ కాదు.. పాత్రల గురించి మాట్లాడాలి'

బాలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'పై స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తనదైన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ సినిమా గురించి చర్చించేటప్పుడు వేల కోట్ల బడ్జెట్, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ కంటే.. రామాయణంలోని పాత్రలు, వాటి ఔన్నత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారనే ప్రచారం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ భారీ బడ్జెట్, గ్రాఫిక్స్ చుట్టూనే చర్చ సాగడం పట్ల సల్మాన్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. తన తాజా చిత్రం 'మాతృభూమి' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి మాట్లాడాల్సి వస్తే రాముడు, రావణుడు, సీతాదేవి వంటి పాత్రల గురించి చర్చ జరగాలని అన్నారు. ముఖ్యంగా శ్రీరాముడి వ్యక్తిత్వం, ఆయనలోని సుగుణాలు, ఆదర్శప్రాయమైన జీవన విధానం గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీరాముడు గొప్ప భర్తగా, ఉత్తమ కుమారుడిగా, ఆదర్శ సోదరుడిగా మాత్రమే కాకుండా.. అసాధారణ యోధుడిగా కూడా నిలిచారని సల్మాన్ కొనియాడారు. తాను నటిస్తున్న 'మాతృభూమి' చిత్రంలోని పాత్రలోనూ ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. భారీ నిర్మాణ విలువల కంటే కథలోని ఆత్మ, పాత్రల గొప్పతనమే ఒక చిత్రానికి అసలైన గుర్తింపునిస్తాయని సల్మాన్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

హాట్ స్టార్!



వివేక్ ఒబెరాయ్ గ్రేట్ డెసిషన్





వెండితెరపై విలన్‌గా, హీరోగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్.. నిజ జీవితంలోనూ తన ఉదారతతో అందరి మనసులు గెలుచుకుంటున్నారు. ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమా కోసం తనకు రావాల్సిన రూ.6 కోట్ల పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న నిరుపేద చిన్నారుల వైద్య చికిత్సకు అందించాలని నిర్ణయించుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణం'లో వివేక్ ఒబెరాయ్ విభీషణుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్రకుగాను నిర్మాతలు ఆయనకు రూ.6 కోట్ల పారితోషికంగా ఇవ్వనున్నట్టు ప్రచారం జరిగింది. అయితే ఆ మొత్తాన్ని వ్యక్తిగతంగా తీసుకోకుండా, క్యాన్సర్ బాధిత పేద పిల్లల చికిత్సకు వినియోగించాలని నిర్మాత నమిత్ మల్హోత్రాను కోరినట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా తన 50వ పుట్టినరోజు సందర్భంగా మరో గొప్ప నిర్ణయం తీసుకున్నారట వివేక్. క్యాన్సర్‌తో బాధపడుతున్న 50 మంది నిరుపేద చిన్నారుల వైద్య ఖర్చులను పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించడమే తనకు నిజమైన సంతోషాన్నిస్తుందని ఆయన పేర్కొన్నట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు 'రామాయణం' నిర్మాణ విలువలు, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలపై కూడా వివేక్ ప్రశంసలు కురిపించినట్లు తెలుస్తోంది. భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ స్థాయిలో పరిచయం చేసే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని అభివర్ణించారు.



నా ప్రైవసీతో ఆటలొద్దు..

టాలీవుడ్ నటి సురేఖా వాణి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా హ్యాక్ అయిందని, తన అనుమతి లేకుండానే వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను కొందరు అన్‌లైన్‌లో ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేసిన సురేఖా వాణి.. మీమ్ పేజీలు, మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు, ఇతర సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను షేర్ చేయడం, రీపోస్ట్ చేయడం వెంటనే నిలిపివేయాలని కోరారు. అంతేకాదు, ఈ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్న ఖాతాలు, వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నానని, ఇందుకు సంబంధించిన ఆధారాలను భద్రపరిచి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. కేవలం వ్యూస్, రీచ్, పబ్లిసిటీ కోసం తన వ్యక్తిగత పరిస్థితిని అపకాశంగా మలుచుకోవద్దని సూచించారు. ఇది సాధారణ విషయంగా తీసుకోవాల్సిన అంశం కాదని, ప్రతి ఒక్కరూ తన గోప్యతను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, 2005లో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సురేఖా వాణి.. తన సహజ నటనతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. 'భద్ర', 'బొమ్మరిల్లు', 'ఏమాయ చేశావే', 'నాయక్', 'బాద్ షా' వంటి పలు విజయవంతమైన చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించారు.

క్రిస్మస్ బాక్సాఫీస్ వార్‌లోకి షారుఖ్ ఎంట్రీ

ఈ ఏడాది క్రిస్మస్ సీజన్‌లో బాక్సాఫీస్ పోరు మరింత రసవత్తరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. టాలీవుడ్ నుంచి బాలీవుడ్, హాలీవుడ్ వరకు పలు భారీ చిత్రాలు ఈ పండుగ సీజన్‌ను టార్గెట్ చేస్తుండటంతో ప్రేక్షకులకు సినిమాల సందడి ముందుగానే మొదలైంది. ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమ విషయానికి వస్తే.. నటసింహం నందమూరి బాలకృష్ణ, కింగ్ నాగార్జున నటిస్తున్న చిత్రాలు ఒకే విడుదల తేదీని లక్ష్యంగా చేసుకోవడం ఆసక్తికరంగా మారింది. బాలయ్య నటిస్తున్న 'దాదా', నాగార్జున కెరీర్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'కింగ్ 100' సినిమాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఇప్పటికే చర్చనీయాంశమైంది. ఇప్పుడు ఈ పోటీలోకి బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ కూడా చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఆయన నటిస్తున్న భారీ యాక్షన్, రివెంజ్ ఎంటర్‌టైనర్ 'కింగ్'ను తెలుగులోనూ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజాగా కొన్ని మల్టీప్లెక్స్‌ల వద్ద ఈ సినిమాకు సంబంధించిన తెలుగు హోర్డింగ్స్ కనిపించడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది.

అదే జరిగితే క్రిస్మస్ బరిలో బాలయ్య, నాగార్జున సినిమాలతో పాటు షారుఖ్ 'కింగ్' కూడా నిలవనుంది. దీంతో మూడు చిత్రాల మధ్య పోటీ ఎలా ఉండబోతోందన్న ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది. అయితే తెలుగు వెర్షన్ విడుదల తేదీపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అది వెలువడితే ఈ క్రిస్మస్ బాక్సాఫీస్ పోరుపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



బాక్సాఫీస్ వద్ద సూర్య సెన్సేషన్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటుతున్నారు. ఆయన తాజాగా నటించిన చిత్రం 'సీన్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. జీతూ మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఈ ఏడాది సూర్యకు మూడో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత రెండు సినిమాలతో పోలిస్తే ఈ మూవీ మెరుగైన ఓపెనింగ్స్ సాధించినట్లు సమాచారం. సాలిడ్ టాక్ సొంతం చేసుకున్న 'సీన్' ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు వసూళ్లతోనే ట్రేడ్ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా రూ.40 నుంచి 50 కోట్ల వరకు ఓపెనింగ్స్ రాబట్టినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే ఈ ఏడాది సూర్య కెరీర్‌లోనే ఇదొక కీలకమైన బాక్సాఫీస్ రికార్డుగా నిలిచే అవకాశం ఉంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. గత 24 గంటల్లో బుక్ మై షో వేదికగా ఈ సినిమాకు ఐదు లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఈ స్థాయి బుకింగ్స్ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తున్నాయి. ఇదే జోరు కొనసాగితే 'సీన్' భారీ వసూళ్లతో మరో గ్రాసర్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సూర్యతో పాటు నెస్లేన్, నజ్రియా ఫహద్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సూర్య, జ్యోతిక నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. మొత్తానికి 'సీన్'తో సూర్య ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద మరోసారి తన ప్రభావాన్ని చూపిస్తున్నారని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సహజమైన ప్రేమకథగా 'తొలి ప్రేమ కథ'



యూత్‌ఫుల్ లవ్‌స్టోరీలు ప్రేక్షకులను ఎప్పుడూ ఆకట్టుకుంటూనే ఉంటాయి. అలాంటి ఓ అందమైన ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది 'తొలి ప్రేమ కథ' చిత్రం. సాత్విక్ వర్మ, అనీ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి సాయి లక్ష్మణ్ అల్లు దర్శకత్వం వహించడంతో పాటు నిర్మిస్తున్నారు. లిఖిత్, ఆదిత్య సమర్పణలో లతా కే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు. ఈ వేడుకకు యువ హీరో ఆకాష్ పూరి, ప్రముఖ దర్శకుడు శైలేష్ కొలను ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శైలేష్ కొలను మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్‌కు తగిన ఆహ్లాదకరమైన మూడ్‌తో టీజర్ ఉందని ప్రశంసించారు. సహజత్వానికి దగ్గరగా ఉండే ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారని అన్నారు. బాలనటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సాత్విక్ హీరోగా తన తొలి అడుగులు వేస్తుండటం సంతోషంగా ఉందని, టీజర్‌లో అతడి కష్టం కనిపిస్తోందని కొనియాడారు. సినిమాటోగ్రఫీ, ధ్రువన్ సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఆకాష్ పూరి సైతం టీజర్‌లోని విజువల్స్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. సాత్విక్, అనీ తనకు చిన్నప్పటి నుంచి పరిచయమని, ఇద్దరూ మంచి నటులని పేర్కొంటూ సినిమా విజయాన్ని ఆకాంక్షించారు. హీరో సాత్విక్ మాట్లాడుతూ.. తనకు అండగా నిలిచిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదొక అందమైన మ్యూజికల్ లవ్‌స్టోరీ అని, ధ్రువన్ అందించిన పాటలు సినిమాకు ప్రాణమని చెప్పారు. దర్శకుడు సాయి లక్ష్మణ్ అల్లు మాట్లాడుతూ.. కథ రాసుకున్నప్పుడే సాత్విక్, అనీలను ప్రధాన పాత్రలకు అనుకున్నానని, తాను ఊహించిన దానికంటే సినిమా అద్భుతంగా వచ్చిందని తెలిపారు. సహజమైన లొకేషన్లలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల మనసులను హత్తుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధ్రువన్ కూడా ఈ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని వెల్లడించారు. చిత్ర బృందం మొత్తం సినిమా విజయంపై నమ్మకం వ్యక్తం చేసింది.